# అరుణోదయ రామారావుకు విప్లవ జోహార్లు



**అరుణోదయను** ఇంటి పేరుగా మార్చుకున్న రామారావు అలియాస్ సత్తెన్న(65 సం॥లు) 2019 మే 5వ తేదీన గుండెపోటుతో హటాత్తుగా మరణించారు. సిపిఐ(ఎం-ఎల్) రాష్ట్రకమిటి కా॥రామారావు మరణంపట్ల తీవ్ర సంతాపం వ్యక్తంచేస్తూ, ఆ కామ్రేడ్‌కు జోహార్లర్పిస్తోంది.

విద్యార్థి దశనుండే వామపక్ష భావాలపట్ల ఆకర్షితుడైన కా॥రామారావు, విప్లవ సాంస్కృతికరంగంలో నాలుగు దశాబ్దాలపైగా కృషి సాగించారు. అరుణోదయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్రకమిటి సభ్యునిగా విప్లవోద్యమ కృషిలో ఆయన తన శక్తి సామర్థ్యాలను వెచ్చించారు. ప్రజలను చైతన్యవంతులను చేసే అసంఖ్యాక గీతాలను ఆయన గళంనుండి వినడానికి ప్రజలు ఎంతో ఆసక్తితో ఎదురుచూసేవారు. ప్రజాకళాకారునిగా పాటలు పాడటంతోపాటు వీధి నాటికలు, యక్షగానం, బుర్రకథలు, ఒగ్గుకథలు వంటి ఎన్నో జానపద కళారూపాలను ప్రజాసమస్యలతో జోడించి ప్రదర్శించటంలో ఆయన ముఖ్యమైన పాత్ర నిర్వహించారు.

సిపిఐ(ఎం-ఎల్) రాష్ట్రకమిటీ కా॥అరుణోదయ రామారావు హటాన్మరణంపట్ల విచారం వ్యక్తంచేస్తూ, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్రకమిటీకి, కామ్రేడ్ రామారావు జీవిత సహచరి కామ్రేడ్ అరుణకు, వారి కుమారులకు, ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తోంది.

**5-5-2019**

**సిపిఐ(ఎం-ఎల్)**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటి**

౦౦౦౦